STU

# STUAP

## రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

## The State Teachers' Union, Andhra Pradesh

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# ట్యూషన్‌ఫీజు రియంబర్సుమెంట్ సౌకర్యంపై వివరణ

సమర్పణః **శ్రీ డి. దేవరత్నం,** స్కూలు అసిస్టెంట్(మాథ్స్) జి.ప.ఉ.పాఠశాల, బ్రాహ్మణపల్లి. సెల్ నెంః 9949407437

**శ్రీ షేక్ మహమ్మద్ రఫీ**, సె.గ్రే.టీ. మం.ప.ప్రా.పాఠశాల(యస్.ఆర్.పి.టి) పిడుగురాళ్ళ : 9290794844

**ప్రియమైన ఉపాధ్యాయులారా ::-**

**జి.ఓ.యం.యస్.నెం.190 విద్య,తేది. 02-01-1982 ద్వారా 1982-83 విద్యాసంవత్సరం నుండి వర్తించే విధంగా యన్.జి.ఓలకు, టీచర్లకు కూడా వారి పిల్లలలో ఇరువురికి ఒక్కొక్కరికి సం॥మునకు రూ.105/-చొప్పున ఇంటర్ స్థాయి వరకు ఈ ట్యూషన్ ఫీజు రియంబర్సుమెంటు సౌకర్యంకల్పించడం జరిగింది. తదుపరి కాలంలో రూ.105/-ల నుండి రూ.200/-లకు, రూ. 200/-ల నుండి రూ.300/-లకు, రూ.300/-ల నుండి రూ.400/-లకు రూ.400/-ల నుండి రూ.1000/-లకు పిఆర్‌సి-2010 నందు జి.ఓ.యం.యస్.నెం. 2 విద్య, తేదిః 05-01-2011 ద్వారా అదే విధంగా ప్రస్తుతం పిఆర్‌సి-2022 రికమెండేషన్స్ అనుసరించి క్లాస్-4 ఉద్యోగులందరికి మరియు యన్.జి.ఓలకు వారి పిల్లలలో ఇరువురికి యల్.కె.జి. నుండి ఇంటర్ వరకు ఒక్కొక్కరికి రూ.1000/-ల నుండి రూ.2500/-లకు పెంచుచూ జి.ఓ.యం.యస్.నెం.160 విద్య,తేదిః 30-09-2022 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసియున్నారు. దీని ప్రకారం అర్హత గల ఉద్యోగులు, వారి పిల్లలలో ఇద్దరికి మాత్రము ఈ అవకాశమును క్రింది తెలుపబడిన ముఖ్య విషయములు ప్రకారం వినియోగించు కొనవచ్చు.**

## గమనించవలసిన ముఖ్య విషయములు

1. యల్.కె.జి నుండి ఇంటర్ వరకు చదువు విద్యార్థుల తల్లిదండ్రులుకు మాత్రమే ఈ అవకాశము కలదు.
2. పిల్లలు తప్పని సరిగా గుర్తింపు పొందినటువంటి విద్యా సంస్థలలో మాత్రమే చదవుచూ ఉండాలి.
3. ఒక్కొక్కరికి రూ 2500/- చొప్పున ఇరువురికి మొత్తం రూ.5000/-లు మాత్రమే రియంబర్సుమెంటు అవకాశం కలదు.
4. భార్య/భర్తలలో ఏ ఒక్కరూ గజిటెడ్ అధికారి అయి వున్ననూ ఈ అవకాశము వినియోగించుకొనుటకు అనర్హులు.
5. భార్య/భర్తలలో ఒక్కరూ మాత్రమే ఈ అవకాశము వినియోగించుకొనవలయును. ఒకరు వినియోగించు కొన్నపుడు మరొకరు (భార్య/భర్త) వారి యొక్క సంబంధిత డి.డి.ఓ. గారిచే నాన్ - డ్రాయల్ ధృవపత్రము సమర్పించ వలసియుంటుంది.
6. సంబంధిత ఉద్యోగి వారి ఆర్జీని, పాఠశాల నందు పిల్లలకు చెల్లించిన ఒరిజినల్ ఫీజు రశీదులు మరియు సంబంధిత పాఠశాల వారిచే ఇవ్వబడిన ధృవపత్రములను సంబంధిత డి.డి.ఓ.లకు(మండల విద్యాశాఖాధికారి/ *ప్రధానోపాధ్యాయులు) సమర్పించ వలయును.*
7. *తదుపరి ఉద్యోగి సమర్పించిన ధృవపత్రములు మరియు ఒరిజినల్ ఫీజు రశీదులు ఆధారంగా సంబంధిత డి.డి.ఓ.లు గ్రాంటు మంజూరు ఉత్తర్వులు జారీ చేయుదురు.*
8. *డి.డి.ఓ.ఉత్తర్వులు ఆధారంగా పేరోల్ హెర్బ్‌నందు బిల్లును చేసి సంబంధిత సబ్-ట్రెజరీ అధికారులకు సమర్పించెదరు.*
9. *ఈ ట్యూషన్ ఫీజు గ్రాంటును ఉద్యోగి యొక్క జీతము హెడ్ ఆఫ్ అకౌంటు 010 ద్వారా చెల్లించబడును.*

*కావున పైన తెలుపబడిన పూర్తి విషయములను దృష్టిలో ఉంచుకొని అర్హత గల ఉద్యోగులందరూ ఈ అవకాశమును వినియోగించుకొన గలరని యస్.టి.యు. పక్షాన కోరుకొను చున్నాము.డి.డి.ఓ.లు కూడా పై విషయమును పాటించి తగుచర్యలు తీసుకొన గలరని కోరుచున్నాము.* ఈ సమాచారం నందు ఏదైన పొరపాటును గ్రహించిన యెడల, యింకనూ మీకు తెలిసిన అదనపు సమాచారం తెలిసినయెడల మా దృష్టికి తీసుకొనిరాగలరనిసహృదయంతో మిమ్ములను కొరుతున్నాము.........ఉద్యమాభినందనలతో...**యస్.టి.యు**.

**రాష్ట్రోపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లాశాఖ వారి యొక్క అభినందనలతో**–Ratnam-Rafi